క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

అర్వపల్లి : అర్వపల్లిలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం ఇంటర్ మీడియట్ కళాశాలగా అప్‌గ్రేడ్ అయినందున ఇంటర్‌కు విద్యాబోధన చేయుటకు గెస్ట్ లెక్చరర్ల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ విద్యాసంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూప్‌లు మొదలవుతున్నందున గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టులు బోధించుటకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు స్థానిక కేజీబీవీలో సంప్రదించాలని తెలిపారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు..

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కస్తూరిబాగాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారి ఎం.కల్పన తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 2025–26 విద్యాసంవత్సరానికి గానూ ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

రాములు మృతికి సంతాపం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజిపురం గ్రామానికి చెందిన వికలాంగుల సీనియర్ నాయకుడు లక్కపాక రాములు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా అతడి మృతదేహానికి వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు పేర్ల సోమయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఉపాధ్యక్షుడు గుండు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి వెంకట్‌రెడ్డి, దొంతగాని రాంబాబు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వన నర్సరీ పరిశీలన



వన నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ సునీత

నూతనకల్ : వర్షాలు పడగానే గ్రామాల్లో మొక్కలు నాటి, వాటి సంరక్షణ కోసం సంబంధిత అధికారులు కృషి చేయాలని ఎంపీడీఓ సునీత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో వన నర్సరీ, పల్లెప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి ఆకుపూజ

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురం శివారు లోగల సూర్యక్షేత్రం ఆవరణలో ఉన్న కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయంలో మంగళవారం ఆంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, ఆరాధన, పంచామృతాలతో అభిషేకం, గంధసిందూరం, మంగళశాసనం కార్యక్రమాలు జరిపారు. అలాగే భక్తులు రామకోటి స్తూపాన్ని కూడా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

చివ్వెంల : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మండల వైద్యాధికారి భవాని అన్నారు. మే 27 నుంచి జూన్ 21 వరకు నిర్వహించే యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్‌స్పెక్టర్ దేశగాని ఉప్పలయ్య, డాక్టర్ రామక్రిష్ణ, డాక్టర్ విజయసారథి, ఆశవర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన

ఆత్మకూర్(ఎస్) : పత్తి, వరి, పెసర పంటల సాగుకు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని, సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త భద్రునాయక్ రైతులకు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పంటల యాజమాన్య పద్ధతులపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పంటల సాగులో విత్తన ఎంపిక ముఖ్యమైనదని, విత్తనాన్ని శుద్ధి చేసిన తర్వాతనే నాటుకోవాలని అన్నారు. పంటల రక్షణలో కలుపు నివారణ ప్రధానమైందని తెలిపారు. ఎప్పటికప్పుడు కలుపు తీసివేసినప్పుడే పంట త్వరగా ఎదిగి ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య, విస్తరణ అధికారులు శివకుమార్, శివమూర్తి, పవన్, బాలాజీ, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త భద్రునాయక్

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు



తుంగతుర్తి : వెంపటిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్



తిరుమలగిరి : మల్లికార్జునస్వామి ఆలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

తుంగతుర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం గొట్టిపర్తి, వెంపటి గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ వీవీ అప్పారావు, ఆర్డీఓ వేణుమాధవ్, డీఎస్‌ఓ రాజేశ్వరరావు, తహసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషుకుమార్, ఐకేపీ సిబ్బంది, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన కలెక్టర్..

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం జలాల్‌పురంలోని ప్రాచీన మల్లికార్జున స్వామి ఆలయాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని పలువురు గ్రామస్తులు కోరారు. గుడి అభివృద్ధి కోసం ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్, వేణుమాధవ్, తహసీల్దార్ హరిప్రసాద్, మండల పంచాయతీ అధికారి భీమ్‌సింగ్, ఏపీ మధుసూదన్, దాచేపల్లి వెంకన్న, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలతో మాట్లాడిన కలెక్టర్

మామిడాల ఫీడర్ ఛానల్‌లో ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనిని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. మంగళవారం ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో భాగంగా కాలువలలో పూడికతీత పనులు చేస్తున్న ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు.

పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

అర్వపల్లి : వాటర్‌షెడ్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులకు సూచించారు. మండల పరిధిలోని తిమ్మాపురంలో ఉపాధిహామీ ద్వారా చేపడుతున్న వాటర్‌షెడ్ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ వీవీ. అప్పారావు, వాటర్‌షెడ్ పీఓ వినయ్‌భార్గవ్, మండల అధికారి నగేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య పాల్గొన్నారు.

ధాన్యం కాంటాలను త్వరగా పూర్తి చేయాలి

మద్దిరాల : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఇంతవరకు ఎంత ధాన్యం దిగుమతి అయ్యిందని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన ధాన్యం కొనుగోళ్లను వెంటనే పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈఓ అప్పారావు, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ బి.కంఠమయ్య, ఏపీఎం మైసయ్య, సీసీ నాగార్జున్‌రెడ్డి, ఏపీఓ గుండు వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : మామిడాలలో కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



అర్వపల్లి : తిమ్మాపురంలో వాటర్‌షెడ్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



మద్దిరాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

సూర్యాపేటటౌన్ : బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కిరాణం మర్చంట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటలో కుల మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకునే సంప్రదాయం ఉండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 7వ తేదీన బక్రీద్‌ను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని కుల మతాల విభేదాలు సృష్టించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎమ్మార్వో కృష్ణయ్య, వెహికల్ ఇన్‌స్పెక్టర్ జయప్రకాశ్ రెడ్డి, ఎస్‌ఐలు ఏడుకొండలు, సైదులు, ఆంజనేయులు, ప్రవీణ్, ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం, హిందూ, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

5న వాహనాల వేలం

తుంగతుర్తి : తుంగతుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 5న వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 20 వాహనాలకు ఈ నెల 5న 10 గంటలకు వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు సగం డబ్బులను డిపాజిట్‌గా చెల్లించాలని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన జక్కుల రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో రాజుకు అతడి పదవ తరగతి స్నేహితులు మంగళవారం రూ.19 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, మహేష్, హరీష్, నరేష్, అనిల్, ప్రవీణ్, యాకూబ్‌పాషా, ప్రశాంత్, చంటి, మధు, శోభన్, శ్రీను, హైమద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

రూ.32వేల సాయం..

12వ వార్డుకు చెందిన కంచర్ల వీరాచారి అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులకు పాత బస్తీ యూత్ ఆధ్వర్యంలో రూ.32 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, ఉపాధ్యక్షుడు కాసాని శ్యామ్, మహేంద్రాచారి, విజయ్, సోమరాజు, ఆదిల్, సోమాచారి, రాజు, మహేందర్, మహేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతో మంచి దిగుబడి



చివ్వెంల : రైతులకు విత్తన ప్యాకెట్లు అందజేస్తున్న శాస్త్రవేత్త, వ్యవసాయ అధికారులు

చివ్వెంల : నాణ్యమైన విత్తనాలతో మంచి దిగుబడి పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, మొక్కజొన్న ప్రధాన శాస్త్రవేత్త డి.భద్రు నాయక్ అన్నారు. నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం అనే అంశంపై మంగళవారం జి.తిరుమలగిరి గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. నాణ్యమైన విత్తనం వినియోగించడం వల్ల 10 నుంచి 15 శాతం దిగుబడి పెరుగుతుందని తెలిపారు. రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విత్తన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావతు వీరన్న నాయక్, అధికారులు ప్రణవి, ప్రియాంక, శైలజ పాల్గొన్నారు.

మద్దిరాల : నాణ్యమైన విత్తనాలతో పంటల దిగుబడి పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అనిషా రూహి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతి గ్రామం నుంచి ఇద్దరు చొప్పున రైతులకు విత్తనాలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓలు అనూష, మనోహర్, అయేషా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి పర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాళ్లసింగారం రైతు వేదికలో ప్రభుత్వం ఉచితంగా అందించిన వరి, పెసర విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త రాములమ్మ, ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల : రైతువేదికలో రైతులకు విత్తనాలు అందజేస్తున్న ఏఓ అనిషారూహి



నూతనకల్ : రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ

నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులను అరికట్టాలి



నూతనకల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు



అర్వపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నూతనకల్ : నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగు మందులను అరికట్టాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. మార్కెట్‌లో వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్ముతున్నారని, దీంతో రైతులు మోసపోతున్నారని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ముప్పాని సుదర్శన్‌రెడ్డి, మున్నా అశోక్, గడ్డం శ్రీను, చీమల సోమయ్య, గడ్డం పాపయ్య, కట్ల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అరికట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నాయబ్ తహసీల్దార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులకు అవసరమైన మేర బ్యాంక్ రుణాలు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, కునుకుంట్ల సైదులు, సంజీవ్, సోమయ్య, ధర్మాజి పాల్గొన్నారు.

పంట కాల్వలను ఆక్రమించొద్దు

చిలుకూరు : రైతులు పంట కాల్వలను ఆక్రమించుకోవద్దని, దీంతో కాల్వ కింద రైతులకు నీళ్లు అందడం లేదని ఇరిగేషన్ ఏఈ మాసన అన్నారు. మంగళవారం ముక్యాల కాల్వను ఆమె పరిశీలించి మాట్లాడారు. రైతులు పంట కాల్వను సక్రమంగా వినియోగించుకుంటే అందరికీ నీళ్లు అందుతాయని తెలిపారు. రైతులు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు. కాల్వ ఆక్రమణదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం కాల్వను పునరుద్ధరణ చేస్తుందని తెలిపారు. ముక్యాల కాల్వ పరిధిలోని పలువురు రైతులతో మాట్లాడి పంట కాల్వ పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు.

నిరుపయోగంగా పోలీస్ క్వార్టర్స్

- మరమ్మతులకు నోచుకోక పూర్తిగా శిథిలం
- నూతన క్వార్టర్స్ నిర్మించాలని కోరుతున్న సిబ్బంది



నిరుపయోగంగా ఉన్న భవన సముదాయం

అర్వపల్లి : అర్వపల్లిలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్మించిన పోలీస్ క్వార్టర్స్ కొనేళ్లుగా నిరుపయోగంగా మారాయి. 20 ఏళ్ల కిందట ఇక్కడ పోలీస్ గృహాలను నిర్మించారు. అయితే అప్పటి నుంచి కనీస మరమ్మతులకు నోచుకోకపోవడంతో పూర్తిగా శిథిలావస్థలోకి చేరుకున్నాయి. ప్రస్తుతం ఈ భవనాలు పెచ్చులు ఊడి పడుతూ వర్షానికి కురుస్తున్నాయి. ఈ క్వార్టర్స్ చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు పెరిగాయి. ఇక్కడ ఎస్‌ఐ క్వార్టర్, సిబ్బంది గృహాలు వేర్వేరుగా నిర్మించారు. ఎస్‌ఐ క్వార్టర్ కూడా శిథిలావస్థకు చేరుకుంది. పోలీస్ గృహాలు పూర్తిగా శిథిలం కావడంతో సిబ్బంది అద్దె గృహాలలో నివాసముంటున్నారు. వీటిని తొలగించి కొత్త భవనాలు నిర్మించాలని అధికారులను కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



అర్వపల్లిలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో వెనుక భాగాన నిర్మించిన పోలీస్ క్వార్టర్స్ పూర్తిగా శిథిలమయ్యాయి. దీంతో సిబ్బంది అందులో ఉండలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని గతంలోని అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వాటిని తొలగించి కొత్త గృహాల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

– సీహెచ్.బాలకృష్ణ, ఎస్‌ఐ, అర్వపల్లి

మోదీ పాలనతోనే పేదరిక నిర్మూలన

- సంకినేని వెంకటేశ్వర్‌రావు



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

ఆత్మకూర్(ఎస్) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశంలో పేదరికం తగ్గుతోందని, బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్ రావు అన్నారు. మంగళవారం నెమ్మికల్లులో నిర్వహించిన బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి పనిచేస్తోందని అన్నారు. అనంతరం బీజేపీ మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా సంద్యాల సైదులు, పార్టీ ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్ రెడ్డి, తూడి సారయ్య, ఉపాధ్యక్షులుగా సకినాల వెంకన్న, బానోత్ బిక్కు నాయక్, తండు లింగయ్య, చందా కృష్ణమూర్తి, కుంచం ఉప్పలయ్య, తొట్ల సమత, బోనగిరి సోమలక్ష్మి, కోశాధికారిగా సంద్యాల మాధవిలను నియమించారు. యువమోర్చా మండల అధ్యక్షుడిగా గోపగాని భానుప్రకాష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా సోమిరెడ్డి వీరారెడ్డి, దళిత మోర్చ మండల అధ్యక్షుడిగా ఆరెంపుల వంశి, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడిగా గుగులోతు రవీందర్, ఓబీసీమోర్చా మండల అధ్యక్షుడిగా తొట్ల సైదులును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, అబీద్ పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెన్‌పహాడ్ : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం నాగులపాటి అన్నారం గ్రామంలోని జేఎస్‌వీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బీజేపీ ఈ నెల 5 నుంచి ఆగస్టు 15 వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతం కోసం కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం నూతనంగా నియామకమైన మండల కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబీద్, జిల్లా నాయకులు పోకల రాములు, తూముల సాయి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు నెమ్మాది నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రాపర్తి వెంకన్న, మండల నాయకులు చెన్ను రమణారెడ్డి, గుడిపూరి శ్రీనివాస్, బొలిశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్



డ్రెయినేజీలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

సూర్యాపేట అర్బన్ : ప్రజలు తమ ఇళ్లలోని తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా 2వ రోజు పట్టణంలోని కోమటికుంట ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేరుచేయు విధానంపై గృహ యజమానులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైయిన సౌకర్యాలు కల్పించేందుకు 100 రోజుల ప్రణాళికను అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, యేనేపల్లి యాదగిరి, టీఎంసీ శ్వేత, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, 2వ వార్డు అధికారి శివాజి పాల్గొన్నారు.

గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రారంభం

తుంగతుర్తి : రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే కేశవపురంలోనూ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, ఆర్‌ఐలు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నూతనకల్ : భూ సమస్యలను పరిష్కరించడమే భూ భారతి రెవెన్యూ సదస్సుల లక్ష్యమని ఆర్డీఓ వేణుమాధవ్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని యడవెల్లి, ఎర్రపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఎర్రపహాడ్‌లో 104, యడవెల్లిలో 107 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రకాశ్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఐలాపురం, గుర్రతండా, జి.తిరుమలగిరి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామాల్లో రైతులనుంచి 170 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రావణి, పంచాయతీ కార్యదర్శి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లాలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచారం, నాగులపహాడ్ గ్రామాల్లో భూ భారతి సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాచారంలో 93, నాగులపహాడ్‌లో 26 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రంజిత్‌రెడ్డి, అజీజా బేగం, సీనియర్ అసిస్టెంట్ రాధా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హరికిషోర్‌శర్మ అన్నారు. మంగళవారం మామిడిపల్లిలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. రైతుల నుంచి 73 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షాహిన్‌బేగం, ఆర్‌ఐ అల్లావుద్దీన్, ఎంపీఎస్‌ఓ చింతమల్ల రమేష్, సీనియర్ అసిస్టెంట్ షఫీ, సర్వేయర్ సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

అర్వపల్లి: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ కోరారు. మంగళవారం బొల్లంపల్లి, ఉయ్యాలవాడ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతుల నుంచి 17 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ యాదగిరి, గిర్దావర్‌లు జలేందర్‌రావు, వెంకట్‌రెడ్డి, ప్రసన్న పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి పేరిట రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది. మంగళవారం మండల పరిధిలోని ఏనుబాముల, దాచారం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భారీగానే దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, ఆర్‌ఐ ప్రదీప్‌రెడ్డి, స్వప్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: భూభారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ బి.కంఠమయ్య అన్నారు. మంగళవారం రామచంద్రపురం, జి.కొత్తపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదుస్సులలో వారు వేర్వేరుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : మాట్లాడుతున్న ఆర్డీఓ వేణుమాధవ్



చివ్వెంల : ఐలాపురంలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



పెన్‌పహాడ్ : మాచారంలో భూభారతి సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ లాలు



నాగారం : మామిడిపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ హరికిషోర్‌శర్మ



ఆత్మకూర్(ఎస్) : ఏనుబాములలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అధికారులు



మద్దిరాల : జి.కొత్తపల్లిలో..



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో..



అర్వపల్లి : మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీకాంత్